నేతాజీ సేవలు చిరస్మరణీయం

నేతాజీకి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పెద్దశంకరంపేట, ఆగస్టు 18: నేతాజీ సుభాశ్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయమని బీజేపీ మండల అధ్యక్షుడు కోసం విఠల్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాశ్‌చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, కృష్ణ, సుభాశ్, శ్రీశైలం, శివ, రమేశ్ తదితరులున్నారు.

ఫుట్‌బాల్ క్రీడాకారుడు అబ్దుల్ రహీంకు నివాళి

నివాళులర్పిస్తున్న క్రీడాకారులు

రామాయంపేట, ఆగస్టు 18: భారత ఫుట్‌బాల్ క్రీడాకారుడు అబ్దుల్ రహీం జయంతి సందర్భంగా రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువజ్యోతి ఫుట్‌బాల్ క్రీడాకారుడు బొంతల సత్యం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

భూమి కావాలంటూ మహిళ పై కత్తితో దాడి

శివ్వంపేట, ఆగస్టు 18: తనకు భూమిని విక్రయించాలని బెదిరించి, పట్టాదారుపై కత్తితో దాడి చేసిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం.. చండి గ్రామానికి చెందిన మియ్యాడి జయమ్మకు సంబంధించిన 12 గుంటల భూమిని విక్రయించాలనుకున్నది. ఆమె మరిది మియ్యాడి సూర్యం 6 గుంటల భూమి కొన్నాడు. మిగితా 6గుంటల భూమి ఎవరికైనా విక్రయించుకోవాలని చెప్పాడు. జయమ్మ మిగిలిన 6గుంటల భూమిని వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసింది. సూర్యం 6గుంటల భూమి తనకే కావాలని, ఆదివారం బూతులు తిట్టి, జయమ్మపై కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమె వీపుపై గాయమైంది. ఆమె కొడుకు యాదగిరి అడ్డుకునే ప్రయత్నం చేయగా అతడిపైనా కత్తితో దాడిచేశాడు. జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

60 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యం సీజ్ చేస్తున్న పోలీసులు

చేగుంట, ఆగస్టు 18: మండలంలోని ఇబ్రహీంపూర్ తిరుమల రైస్‌మిల్‌కు లారీలో వచ్చిన 60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. ఆదివారం 100 కాల్ రావడంతో చేగుంట పోలీసులు అక్కడికి చేరుకున్నారు. లారీలోని చిన్న చిన్న మూటలు గుర్తించి, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రెవెన్యూ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో లారీలోని రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సర్సింగ్‌యాదవ్, ఏఎస్సై రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామ దేవతల జాతర ప్రారంభం

వెల్దుర్తి, ఆగస్టు 18: మాసాయిపేటలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఏటా నిర్వహించే గ్రామదేవతల జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. పీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, నాగరాజు, సొసైటీ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, సిద్ధిరాములుగౌడ్ దేవతామూర్తులకు పంచామృతాభిషేకాలు చేశారు. జెండా ఎగురవేసి జాతర ప్రారంభించారు. మూడు రోజులు ఉత్సవాలు నిర్వహించనున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Medical Boxలు Delivery ఇవ్వడం కోసం Delivery Boys కావలెను. Narayanakhed, Sangareddy, Medak, Ramayampet, Siddipet, Koudipally మరియు Zaheerabad ఈ ప్రాంతాలలో Work చేయుటకు Delivery Boys కావలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 9652972367, 8143548977.
NTZ-340147

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సబ్బండ వర్గాల కోసం పోరాడిన పాపన్న

నర్సాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నిజాంపేట: నస్కల్‌లో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

వెల్దుర్తిలో సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

- బహుజన రాజ్యం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు
- బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాడిన యోధుడు
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- ఘనంగా నూతనవిగ్రహాల ఆవిష్కరణ, బైక్ ర్యాలీలతో నివాళులు

నర్సాపూర్/ వెల్దుర్తి/ శివ్వంపేట/ నిజాంపేట/ కొల్చారం/ పాపన్నపేట్/ రామాయంపేట/ మెదక్, (నమస్తే తెలంగాణ)/ చేగుంట/ చిలిపిచెడ్/చిన్నశంకరంపేట, ఆగస్టు 18: సబ్బండ వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి కొనియాడారు. ఆదివారం నర్సాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచాడన్నారు. సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక న్యాయం కోసం అహర్నిషలు కృషి చేశాడన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సంకల్పంతో పోరాడిన మహనీయుడు అన్నారు. గౌడ సంఘ సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. బడుగుల అభ్యున్నతి, రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాటం చేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న అని గౌడ్ అని పలువురు కొనియాడారు. యువత ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. చిత్ర పటాలు, విగ్రహాలకు నివాళులర్పించారు. ఆయన విగ్రహాలను ఆవిష్కరించారు. బైక్ ర్యాలీలు నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి: కలెక్టర్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశాలులో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. పాపన్నగౌడ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.

శివ్వంపేటలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

పాపన్నపేట: మల్లంపేటలో సర్వాయి పాపన్నకు నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కొల్చారం: వరిగుంతంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

చేగుంట: కర్నాల్‌పల్లి శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

రామాయంపేట: పాపన్నగౌడ్‌కు నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం

చిలిపిచెడ్: సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

అందరి సహకారంతో విధుల నిర్వహణ

ప్రభుత్వ దవాఖానల జిల్లా సమన్వయకర్త చంద్రశేఖర్

బదిలీపై వెళ్లిన డాక్టర్ చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న డాక్టర్లు, సిబ్బంది

మెదక్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ): వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా ప్రభుత్వ దవాఖానలో పని చేశానని ప్రభుత్వ దవాఖానల జిల్లా సమన్వయకర్త పిప్పిరి చంద్రశేఖర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌కు బదలీపై వెళ్లిన చంద్రశేఖర్‌కు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కేంద్రం లో ఒక నెలలో 400పైగా కాన్పులు చేసి, రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచామన్నారు. కేవలం 50 శాతం వైద్య సిబ్బందితో సేవలు అందించినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొన్నామన్నారు. ప్రభుత్వ దవాఖానల జిల్లా సమన్వయకర్త, ఎంసీహెచ్ పర్యవేక్షకుడు శివదయాల్ మాట్లాడుతూ చాలా సందర్భాల్లో డీసీహెచ్ చంద్రశేఖర్‌కు సహకారం అందిచామన్నారు. వైద్యులు, సిబ్బంది చంద్రశేఖర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రభు త్వ దవాఖాన పర్యవేక్షకుడు కిరణ్, సూపరింటెండెంట్లు అమీర్ సింగ్, మిర్జా, జయప్రసాద్, లింబాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విద్యార్థులకు మెడల్స్‌ను అందజేస్తున్న సభ్యులు

మెదక్ అర్బన్, ఆగస్టు 18: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్టేట్ సీనియర్ మెన్ అండ్ ఉమెన్, అండర్ 23 అథ్లెటిక్స్ చాంపియన్ 2024 పోటీలు నిర్వహించారు. ఇందులో 33 జిల్లాల నుంచి 260 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా ఓవరాల్ చాంపియన్‌గా మొదటి స్థానంలో, మెదక్ జిల్లాకు చెందిన క్రీడాకారులకు రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించారు. ఇందులో దీపిక 400 మీటర్‌లో గోల్డ్ మెడల్, నజీమోద్దీన్ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. విజేతలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మెడల్స్‌ను అందజేశారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి



చేగుంట,ఆగస్టు18: చందాయిపేటకు చెందిన చిలువేరి రాంచరణ్ రామలక్ష్మి కుమారుడు మెహర్ సూర్య, గజ్వేల్‌కు చెందిన దివశ్రీ వివాహ వేడుకలు గజ్వేల్‌లోని లక్ష్మణ్ గార్డెన్‌లో ఆదివారం జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొన్నారు.

రామాయంపేటలో దంచికొట్టిన వాన

అలుగు పారుతున్న హనుమ చెరువు

రామాయంపేట, ఆగస్టు 18: రామాయంపేటలో అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వర్షం దంచి కొట్టింది. దీంతో కాలనీలన్నీ జలమయమయ్యాయి. పట్టణ శివారులోని ఉన్న హనుమ చెరువు నిండి, అలుగు పారింది. దాని చుట్టూరా ఉన్న మల్లె చెరువు, వెంకన్నగారి చెరువుకు భారీగా వరద చేరింది. రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో అన్నదాతల్లో ఆనందం నెలకొన్నది.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

నర్సాపూర్, ఆగస్టు 18: మున్సిపాలిటీలోని 9వ వార్డు మారుతి నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నరసింహగౌడ్, నాయకుడు బాల్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, రమేశ్, శ్రీను, బబ్లు, వెంకట్, స్వామి, జగదీశ్ పాల్గొన్నారు.

నల్లపోచమ్మ గుడికి ఎమ్మెల్యే భూమిపూజ

పోచమ్మగుడి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, ఆగస్టు 18: పట్టణంలోని ప్రియాంకా కాలనీలో నిర్మిస్తున్న ముత్యాల పోచమ్మ ఆలయానికి ఆదివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నగేశ్ షెట్కార్, పీసీసీ సభ్యుడు కర్నె శ్రీనివాస్, కాలనీ కమిటీ అధ్యక్షుడు ఫణికుమార్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు సురేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌గౌడ్, మురళిపంతులు, సుభాశ్ గౌడ్, రాయిని మధుసూదన్, నారాయణ గౌడ్, భానుగౌడ్, సతీశ్‌గౌడ్, కాలనీ కమిటీ బృందం పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని ధర్నా

పంచాయతీ ఏర్పాటు చేయాలని తండావాసుల ధర్నా

కౌడిపల్లి, ఆగస్టు 18: మండలంలోని ముట్రాజ్‌పల్లి పంచాయతీలోని సింగమర్రి తండా, తాళ్లగడ్డ, కిష్టరాగడి తండాలను కలిపి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం ధర్నా చేశారు. వెంకట్రావ్‌పేట నుంచి రాజిపేట వెళ్లే మార్గంలో తండావాసులు రోడ్డుపై బైఠాయించారు. తండాలో 500లకు పైగా జనాభా ఉన్నదని, గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ధర్నాలో తండావాసులు జరుపల సురేశ్, రుణావత్ రాజు, శ్రీను, ముత్య శ్రీకాంత్, తండావాసులు ఉన్నారు.

చిలిపిచెడ్ ఎస్సైగా యాదగిరి

చిలిపిచెడ్, ఆగస్టు 18: నూతన ఎస్సైగా బి.యాదగిరి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తూప్రాన్‌లో విధులు నిర్వహించిన ఆయన బదిలీపై చిలిపిచెడ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. గత ఎస్సై షేక్ మహబూబ్ సిద్దిపేట జిల్లా మద్దూర్ మండలానికి బదిలీపై వెళ్లారు.

బాధిత కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ చేయూత

శివ్వంపేట, ఆగస్టు 18: ఉసిరికపల్లి గ్రామంలో ఎరుకలి పోచయ్య, కుందనపల్లి నర్సమ్మ, నల్ల నర్సయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

మల్లన్న ఆలయ కమాన్ నిర్మాణానికి భూమిపూజ

కమాన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దాత

మెదక్‌రూరల్, ఆగస్టు 18: మంబోజిపల్లి కొయ్యగుట్ట మల్లికార్జున స్వామి ఆలయ కమాన్ నిర్మాణానికి ఆదివారం నిర్వాహకుడు మల్లన్న, దాత చింతల రామ్‌రెడ్డి జానమ్మ దంపతులు భూమిపూజ చేశారు. అనంతరం మల్లన్నకు ఒడిబియ్యం సమర్పించారు. అన్నదానం చేశారు.

ఆలయం ఎదుట భక్తుల సందడి పూజలు అందుకుంటున్న వనదుర్గామాత

చల్లగా చూడు దుర్గమ్మ తల్లి

పాపన్నపేట్, ఆగస్టు 18: ఏడుపాయల వనదుర్గాభవానీ మాతను ఆదివారం భారీగా భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. భక్తులు మంజీరా నదిలోని ఆయా పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతాను దర్శించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలానీలాలు, బోనాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈవో కృష్ణప్రసాద్, సిబ్బంది రవివీర్‌కుమార్, సూర్యశ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తోట నర్సింలు, వరుణాచారి, రాజు, శ్రీకాంత ఏర్పాట్లు చేశారు. వేదపండితులు శంకరశర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్ పూజలు చేశారు. పాపన్నపేట్ ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ బందోబస్తు చర్యలు చేపట్టారు.

'హరీశ్‌రావు కార్యాలయంపై దాడి దుర్మార్గం'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్

శివ్వంపేట, ఆగస్టు 18 : సిద్దిపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ మండలాధ్యలు రమణాగౌడ్ మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకుల జోలికొస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఆచరణలో అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు సవాల్‌కు బయపడి ఇదంతా చేయిస్తున్నారని ఆరోపించారు. ఏ గ్రామానికి వెళ్లినా వంద శాతం రుణమాఫీ అయ్యిందా అని అడిగితే రైతులే చెపుతారని, అందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజశేఖర్‌గౌడ్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ రాంచంద్రంగౌడ్, పాంబండ డీలర్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు



పిల్లుట్లలో నల్లపోచమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

శివ్వంపేట, ఆగస్టు 18: నల్లపోచమ్మతల్లి అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం చిన్నగొట్టిముక్ల, పిల్లుట్ల గ్రామాల్లో నల్లపోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు. బోనాల్లో మాజీ ఎంపీపీ కల్లూరి హరి కృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ సర్పంచ్‌లు బాలమణి నరేందర్, పెద్దపులి రవి, నాయకులు చింతస్వామి, మర్రి మహేందర్‌రెడ్డి, పిల్లి శివకుమార్, బుర్రపోచాగౌడ్, బాసంపల్లి శ్రీధర్‌గౌడ్, సుదర్శన్, గణేశ్ ఉన్నారు.

మనోహరాబాద్: రంగాయిపల్లిలో..

మనోహరాబాద్‌లో..

మనోహరాబాద్, ఆగస్టు 18: మండలంలోని రంగాయిపల్లి, కూచారం గ్రామాల్లో ఆదివారం ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఉజ్జయిని మహంకాళి, పోచమ్మ, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్‌రెడ్డి, నాగభూషణం, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్ ముదిరాజ్, బాబు, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ ముదిరాజ్, పాల అశోక్ యాదవ్, గణేశ్ యాదవ్, శ్రీను, నర్సింహ, భిక్షపతి పాల్గొన్నారు.

పంట రుణమాఫీ ఓ బూటకం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట, ఆగస్టు 18: రూ.2 లక్షల పంట రుణమాఫీ ఓ బూటకంగా మారిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పటికీ సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు లక్ష్మారెడ్డి, మనోహన్ రెడ్డి, సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

అర్హులకు పంట రుణమాఫీ అందకపోవడం బాధాకరం

శివ్వంపేట, ఆగస్టు 18: అర్హులైన రైతులకు పంట రుణమాఫీ కాకపోవడం బాధాకరమని రైతు రక్షణ సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు మైసయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే చేతులు దులుపుకొన్నారన్నారు.

మాట్లాడుతున్న మైసయ్య యాదవ్

మెదక్ వద్ద ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మెదక్ న్యాయస్థానంలో
O.S.No. 171 ఆఫ్ 2024
దిగువ తెలిపిన వారి మధ్య,
శ్రీ గోశికే రాజు ...వాది
మరియు
విలేజ్ సెక్రటరీ మరియు ఇతరులు ...ప్రతివాదులు
సంబంధితులందరికీ
పైన తెలిపిన వాది దావా షెడ్యూల్ ఆస్తికి సంబంధించి స్వర్గీయ గోశికే ముత్తయ్య మరణించారు తేది: 15-02-2004 మరియు స్వర్గీయ గోశికే రామమ్మ మరణించారు తేది: 28-04-2023, నివాసం: వరిగుంతం గ్రామం, కుల్చారం మండలం, మెదక్ జిల్లా వారి న్యాయవారసునిగా ప్రకటించుటకు O.S.No. 171/ 2024 ద్వారా దావా దాఖలు చేశారు మరియు అది మెదక్ వద్ద గౌరవనీయ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ సమక్షంలో విచారణలో ఉంది. ఎవరికైనా ఏదేని చట్టపరమైన అభ్యంతరం ఉన్నచో కోర్ట్ సమక్షంలో హాజరుకాగలరు మరియు సదరు దావా మీ హాజరు కొరకు 20-08-2024న ఉ|| 10.30 గం.కు వాయిదా వేయబడినది. లేనిచో, సదరు విషయం మీ పరోక్షంలో నిర్ణయించబడును.
సం/- వినోద్ కుమార్ శ్రీవాస్తవ్,
B.A., B.L., అడ్వకేట్,
చిరునామా: ఫ్లాట్ నెం. 303,
వజీర్ ప్లాజా అపార్ట్‌మెంట్, రామాలయం, రాంనగర్,
మెదక్, టిఎస్-502 110, సెల్ నెం. 9392012579.
తేది: 17-08-2024, ప్రదేశం: మెదక్.

హెచ్చరిక ప్రకటన
దిగువ తెలిపిన వారికి,
1. శ్రీ గులాం యాజ్దాని, తండ్రి: గులాం గౌస్, వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం.
2. నజ్రీన్ బేగం భర్త శ్రీ గులాం యాజ్దాని, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: గృహిణి.
ఇరువురి నివాసం: కల్లకల్ గ్రామం, మనోహరాబాద్ మండలం, మెదక్ జిల్లా.
నా క్లయింట్ శ్రీమతి సల్మా బేగం భర్త స్వర్గీయ రఫీక్, వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: కల్లకల్ గ్రామం, మనోహరాబాద్ మండలం, మెదక్ జిల్లా వారు విభజన మరియు విడి స్వాధీనత కొరకు O.S.No. 308 ఆఫ్ 2022 ద్వారా దావా దాఖలు చేశారు మరియు అది మెదక్ వద్ద గౌరవనీయ I అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ సమక్షంలో విచారణలో ఉంది. పైన తెలిపిన వ్యక్తులు దావా షెడ్యూల్ ఆస్తి అనగా కల్లకల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, మనోహరాబాద్ మండలం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల 121.50 చ.గజాలు లేదా 101.58 చ.మీటర్లు విస్తీర్ణం నెం. 4-64/6 కలిగిన ఇంటి ఆస్తిని అమ్మడానికి ప్రయత్నిస్తున్నారు. నా క్లయింట్ దానికి బాధ్యులు కారు అని తెలియజేయడమైనది.
సం/- వినోద్ కుమార్ శ్రీవాస్తవ్,
B.A., B.L., అడ్వకేట్,
చిరునామా: ఫ్లాట్ నెం. 303,
వజీర్ ప్లాజా అపార్ట్‌మెంట్, రామాలయం,
రాంనగర్, మెదక్, టిఎస్-502 110,
సెల్ నెం. 9392012579.
తేది: 17-08-2024, ప్రదేశం: మెదక్.